



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

శనివారం | 27 డిసెంబర్ 2025

పేజీలు 8


# ప్రజలను ముంచాలన్న, దోచుకోవాలన్న

# అర్హతే వైకాపాదే..



◆ మీకున్న అర్హత మాకు ఎక్కడ వస్తాయి

◆ మిమ్మల్ని విమర్శించాలంటే కబ్జాలు చేసే అర్హత కావాలి

◆ టిడిపి ఇన్చార్జ్ చమర్తికి మీకున్న అర్హతలు లేవు

◆ అధికార పార్టీలో ఉండి కూడా జిల్లా కేంద్రం కావాలని అడుగుతున్నారు

◆ టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివకుమార్

**రాజంపేట ,మేజర్ న్యూస్** రాజంపేట జిల్లా కేంద్రం విషయంలో అర్హత గురించి మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదని టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి కి రాజంపేట మీద ప్రేమ లేదు అంటున్నారు కదా మరి రాజంపేట ప్రాత గొంతు కోసి రాయచోటి నీ జిల్లా కేంద్రం చెందినపుడు కనీషం జిల్లా కేంద్రం కావాలి అని జగన్ రెడ్డి దగ్గరకు వెళ్ళి వినతి పత్రం అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు.సిగ్గులేకుండా చంచాలతో మాట్లాడిస్తున్నారనీ,సెంటర్లో ఉంది అని రాయచోటి ఒప్పుకున్నారు అంటున్నారు కదా ఎవరి అభిప్రాయాలు తీసుకొని, ఏ అర్హత తో రాయచోటి నీ జిల్లా కేంద్రం చేశారనీ, చమర్తి విద్యావంతుడు కాబట్టే మీలాగా ప్రజల కోసం,ఇక్కడి ప్రాంతం కోసం ముందుకు కదిలారనీ, రాజంపేట విషయంలో వైసీపీ చేసిన మోసం ప్రజలందరికీ తెలుసనీ, గతంలో పదవుల కోసం,డబ్బుల కోసం,పనుల కోసం అమ్ముడుపోయి రాజంపేట ను నాశనం చేశారనీ, నీతులు చెప్తున్న వైసీపీ దూతలరా మరి మదనపల్లి కి మెడికల్ కాలేజీ తరలిస్తుంటే ఏం చేస్తున్నారు.కబ్జాలకు బిజీ గా ఉన్నారా లేక నోరెత్తితే ఎక్కడ పదవులు పోతాయని భయపడ్డారా అని ప్రశ్నించారు.వైస్ చైర్మెన్ ధర్నా చేస్తున్నారు గా మరి రాజంపేట కు అన్యాయం చేసిన పార్టీ లో పదవులు అనుభవిస్తూ మరి ధర్నా అంటూ నాటకాలు ఎందుకు అని, జేఏసీ ఆధ్వర్యంలో పాత బస్టాండులో జిల్లా కేంద్రం కోసం అన్ని పార్టీలు ధర్నా చేస్తుంటే వైసిపి పార్టీ కోటి సంతకాల పేరుతో అదే ధర్నా ముందు బైకుల మోతతో ర్యాలీ ఎందుకు నిర్వహించారో చెప్పగలరా, కనీసం జిల్లా కేంద్ర పోరాటానికి అక్కడ జరుగుతున్న కార్యక్రమానికైనా గౌరవం ఇచ్చారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అర్హతలు కావాలంటే బహిరంగ సవాలకు సిద్ధం,,,

మీరు రాజీనామాలు చేయరని తెలుసు, మీరు పదవుల కోసం రాజంపేట ప్రాంతంతోపాటు,ఇక్కడ ప్రజల ఆశయాలను,అన్నమయ్య డ్యాముని కూడా పొట్టన పెట్టుకున్నారు.పదవుల కోసం ప్రాంతాన్ని గొంతు కోసే అర్హత మీకే ఉందనీ,దేవుని స్థలాలు కూడా కొట్టేసే అర్హత మీకే ఉందనీ, కుటుంబ సభ్యుల పేరుతో వందల ఎకరాల ఎస్టేట్లో తయారు చేసుకునే అర్హతలు నీకే ఉన్నాయనీ,రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు కు ఉన్న ఒకే ఒక అర్హత తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతానికి మిగతా 2లో

## చమర్తికి కృతజ్ఞతలు తెలిపిన నూతన పార్లమెంట్ పార్టీ పాలకవర్గం

### పార్టీ బలోపేతమే తమ లక్ష్యం - అంకితభావంతో పనిచేస్తాం



2లో.



## రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని నిరసన

### అన్నమయ్య విగ్రహం వద్ద వంటావార్పు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన

**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ శుక్రవారం రాజంపేట జేఏసీ ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది కొండూరు శరత్ కుమార్ రాజు ఆధ్వర్యంలో అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అన్నమయ్య విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. చివరగా కడప చెన్నై జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన మిగతా 2లో

# సాహెూసోపేతమైన ఆత్మత్యాగానికి ప్రతీక వీర బాలదివాస్

### - కొనియాడిన బీజేపీ నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ సూచనలతో మదనపల్లె నందు శ్రీక ృష? చైతన్య ఫార్మసీ కాలేజీ నందు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ నాయకులు డాక్టర్ జి.అజ్మతుల్లా ఖాన్ మాట్లాడుతు గురుగోవింద్ సింగ్ యొక్క నలుగురు కుమారులు సాహిబ్జాదా అజిత్ సింగ్,సాహిబ్జాదా జుఝార్ సింగ్,సాహిబ్జాదా జోరావర్ సింగ్ మరియు సాహిబ్జాదా ఫతే సింగ్ చేసిన త్యాగాలకు గుర్తుగా ఈ వీర బాల దివాస్ జరుపుకుంటారని తెలిపారు.వీరిలో చిన్న కుమారులు బాబా జోరావర్ సింగ్ (9),బాబా ఫతే సింగ్ (7) సంవత్సరాలు 1704 సంవత్సరంలో మొఘల్ నవాబ్ వజీర్ ఖాన్ ఆదేశాల మేరకు ధర్మాన్ని వీడటానికి నిరాకరించినందుకు గోడలో సజీవంగా పూడ్చిపెట్టబడ్డారు.వారి ధైర్యాన్ని మరియు న్యాయం కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకోవడానికి,భారత ప్రధాని నరేంద్ర మోదీ 2022 జనవరి 9న,గురు గోవింద్ సింగ్ జయంతి సందరరేగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న వీర్ బాల్ దివసుగా పాటిస్తామని గెజిట్ నోట్ విడుదల చేశారని,అందులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం బీజేపీ నాయకులు బర్నేపల్లె రవికుమార్ మాట్లాడుతూ బాబా జోరవర్ సింగ్,బాబా పతే సింగుని ఆదర్శంగా నేటితరం విద్యార్థులు తీసుకొని ఈ దేశం కోసం,ధర్మం కోసం క ృషి చేయాలని మీ ప్రాణాలు కావాలా,దేశం ధర్మం కావాలా అని అడిగితే,ఈ దేశం కోసం ఈ ధర్మం కోసం మాకు మరణమే శ్రేష'మైనదని మొఘల్ చక్రవర్తి మీద తిరుగుబాటు చేసి సజీవ సమాధి కాబడిన బాబా జోరవర్ సింగ్,బాబా పతేసింగ్ నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.కళాశాల చైర్మన్ శశి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు దేశ స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకొని ఈ దేశం కోసం అలాగే వారివారి బంగారు భవిష్యత్ కోసం పాటుపడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బంది విద్యార్థులు పాల్గున్నారు.

35

# నేడు మహాదేవపురంలో ఉచిత వైద్యశిబిరం

### - యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వ్యవస్థాకులు తగాది రాజశేఖర్

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైదేహి హాస్పిటల్ వారి సహకారంతో నేడు అనగా శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు మహేశ్వరీ నగర్,ఎంటిబి వాటర్ ప్లాంట్,మహాదేవపుర బెంగుళూరు నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ పేర్కొన్నారు.ఈ సందరరేగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ వైద్యశిబిరంలో అన్నిరకాల జబ్బులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందన్నారు.ఆయుష్మాన్ భారత్ పీఎంజేఏవై,బీపీఎల్,యశస్విని కార్డు ఉన్న వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయబడునన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# వికలాంగుని ఇంటి నిర్మాణం ఆపుతున్నారని ఫిర్యాదు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:**తంబళ్లపల్లె మండలం గంగిరెడ్డిపల్లి పంచాయతీలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి స్థలం లో నిర్మాణానికి అడ్డుపడుతున్నారని ఓ వికలాంగుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గంగిరెడ్డిపల్లికి చెందిన భాగాల మల్లప్ప నాయుడు కు ప్రభుత్వం సర్వేనెంబర్ 73 లో ప్లాట్ నెంబర్ 2 ఇంటి స్థలంతో పాటు పట్టా మంజూరు చేసి రెవిన్యూ అధికారులు సైతం క్షేత్రస్థాయి సర్వేలో మల్లప్ప నాయుడు స్థలాన్ని ధ్రువీకరించారు.అందులో మల్లప్ప నాయుడు పునాది సైతం నిర్మించుకొని పక్కా ఇల్లు నిర్మించుకుంటుండగా గ్రామానికి చెందిన ఓ రాజకీయ నాయకుడు అడ్డుకున్నారు. మల్లప్ప నాయుడుకు రెవిన్యూ అధికారుల ధ్రువపత్రం తోపాటు ఈ పట్టాపై పక్కా ఇల్లు సైతం మంజూరు అయింది.ఈ విషయమై శుక్రవారం వికలాంగుడు మల్లప్ప నాయుడు భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది.



# చమర్తికి కృతజ్ఞతలు తెలిపిన నూతన పార్లమెంట్ పార్టీ పాలకవర్గం



**రాజంపేట,మేజర్ న్యూస్:** నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీని మరింతగా బలోపేతం మాత్రమే లక్ష్యంగా,సమగ్ర కార్యచరణతో ముందుకెళ్దామని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు ఇటీవల పార్లమెంటు పార్టీ అధికార ప్రతినిధిగా ఎన్నికైన బీసీ సామాజిక వర్గానికి చెందిన దొంతం శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కార కార్యక్రమం నిర్వహించి చమర్తికి క ృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందరరేగా చమర్తి మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,అలాగే పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేలా క ృషి ఆయన పిలుపునిచ్చారు.ఈ సందరరేగా నూతన పార్టీ పార్లమెంట్ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ కలిసికట్టుగా అంకితభావంతో పని చేస్తామని,చమర్తికి వారు క ృతజ్ఞతలు తెలియజేశారు.అంతకుముందు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారిని దొంతం శివకుమార్ ఆధ్వర్యంలోభారీ గజమాలతో సత్కరించారు.పార్లమెంట్ కమిటీలో పదవులు పొందిన వారు పార్లమెంట్ అధికార ప్రతినిధి దోంతం శివకుమార్,పార్లమెంట్ కార్యదర్శి గుగ్గిళ్ళ వసంత,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కే కరీమ్,ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**చిన్నమండెం, మేజర్ న్యూస్:** బెంగళూరు నుండి బద్వేల్ కి వెళుతున్న టీజీ 13 టి 31 81 నెంబర్ గల కారణం రాయచోటి నుంచి మదనపల్లి వెళుతున్న అంబులెన్స్ ఢీకొనడంతో ప్రణతి 33 పని మహిళ అక్కడే మ ృతి చెందినట్లు పోలీసులు తెలిపారు బెంగళూరు నుండి బద్వేల్ కి వెళుతున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ ప్రణతి తన భర్త ఇద్దరు పిల్లలు ఆమె ప్రస్తుతం గరవేతి వెళుతుండగా చిన్నమండెం మండలం కేసాపురం చెక్ పోస్ట్ వద్ద ఎదురుగా వస్తున్న అంబులెన్స్ ఢీకొనడంతో ప్రణతి అక్కడక్కడ మృతి చెందగా గాయ పడిన మిగిలిన వారిని రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు చిన్నమండెం ఎస్సై సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### ప్రజలను ముంచాలన్న, దోచుకోవాలన్న అర్హత వైకాపాదే,,

**(మొదటి పేజీ తరువాయి)**న్యాయం చేయాలి, న్యాయం చేసేందుకు అవసరమైన అన్ని దారుల్లో ముందుకు వెళ్లాలి. దమ్ముంటే రాజంపేటలో వైసీపీ రాజంపేట అన్యాయం చేయలేదు అని చెప్పగలరా అని,అయినా పదవులకు రాజీనామా చేసి రెఫరెండం పేరుతో ముందుకు వస్తే ప్రజలే చెప్తారు వైసీపీ పార్టీ మంచి చేసిందో చెడు చేసిందో ప్రజలకు తెలుసని,అర్హతల గురించి మాట్లాడే ముందు రాజకీయాలలో ఎటువంటి అవినీతి,అక్రమాలు,దౌర్జన్యాలు లేని క్లీన్ ఇమేజ్ ఉన్న చమర్తి జగన్ మోహన్ రాజును విమర్శించే అర్హత ఏ ఒక్క నాయకుడికి లేదనీ ఆయన తెలియజేశారు.



# రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని నిరసన

**(మొదటి పేజీ తరువాయి)**వ్యక్తం చేశారు. అనంతరం వంటావార్పు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందరరేగా జేఏసీ నాయకులు పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, జనసేన నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, టిడిపి మండల అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, ప్రముఖ పారిశ్రామికవేత్త ఉద్దండం సుబ్రహ్మణ్యం, విశ్రాంత ఎస్సై శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు. సందరరేగా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కొండూరు శరత్ కుమార్ రాజుమాట్లాడుతూ రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత 17 రోజులుగా రాజంపేటలో జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదలపవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు గమనించి రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నామని కోరుతున్నామన్నారు. రాజంపేటను ను జిల్లా కేంద్రంగా ప్రకటించేంతవరకు ఈ నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రవికుమార్, నందలూరు మాజీ జడ్పిటిసి సభ్యులు శివరామరాజు, మలిశెట్టి సుబ్బరాయుడు, జవ్వాజి అద ృష్ట దీపుడు, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శివప్రసాద్, అబ్బి గారి గోపాల్, ఫ్యూచర్ మైండ్ స్కూల్ అధినేత నంద, చల్ల సుధాకర్, రాజశేఖర్ నాయక్, కేఎంఎల్ నరసింహులు, ఉద్దండం సుధాకర్ , విశ్వనాథరాజు పాల్గొన్నారు.



# ఘనంగా సిపిఐ 101వ వ్యవస్థాపక దినోత్సవం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** బి.కొత్తకోటలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ యొక్క101 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.శుక్రవారంవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని జ్యోతి చౌక్ నందుగల జెండా దిమ్మె వద్ద సిపిఐ సీనియర్ నాయకులు హెచ్.షమీవుల్లా అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఇటీవల మరణించిన సిపిఐ నాయకులు ఎర్ర జెండా నీడన ఒరిగిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.సిపిఐ జిందాబాద్,విప్లవం వర్ధిల్లాలని,ఇంక్విలాబ్ జిందాబాద్,క్యాపిటలిజం నశించాలని,సోషలిజం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.ఈ యొక్క కార్యక్రమానికి భారతీయ అంబేద్కర్ సేన (బాస్) నాయకులు సచిన్, సింగన్నలు పాల్గొని తమ సంపూర్ణ మద్దతు తెలియజేసి లాల్ జెండా పోరాటాలకు నీల్ జెండా సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, లాల్-నీల్ జెండాలు ఏకమై బడుగుబలహీన వర్గాల సమస్యల మీద ఐక్య ప్రజా పోరాటాలు నిర్వహించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి యస్.మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు యస్.బషీర్ ఖాన్, మండల కార్యదర్శి జి.రఘునాథ్ లు మాట్లాడుతూ, నాడు బ్రిటిష్‌పాలకులనిర్బంధకాండకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భించిందని,గడచిన 100 ఏళ్ల కాలంలో ఎన్నో విరోచిత పోరాటాలు, మహోన్నత త్యాగాలు, మహత్తర విజయాలకు సిపిఐ ప్రతీకగా నిలిచిందన్నారు.అనేక కుట్రలు,కుతంత్రాలు, దేశద్రోహ ఆరోపణలు ఎదుర్కోవడమే కాకుండా ఎందరో నేతలు జైలుకు వెళ్లడం,ఉరికంబం ఎక్కడం ద్వారా స్వాతంత్ర్య సమరంలో అగ్రభాగాన ఉండి పోరాడిన చరిత్ర సిపిఐకే దక్కుతుందని అన్నారు. నాడు తెల్లదొరతనాన్ని తరిమికొట్టినప్పటికీ నేడు నల్లదొరతనంరాజ్యమేలుతోందని,ఏనాడు స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న ఛాయలు కనిపించని ఆర్.ఎస్.ఎస్ దేశ రాజకీయాల్లో చక్రం తిప్పే స్థాయికి చేరుకుని చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు చేస్తున్నదని విమర్శించారు.ఈ నేపథ్యంలో బిజెపి ప్రభుత్వాన్ని దాని సహవాస పార్టీలను గద్దెదించాలనే సంకల్పంతో, దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగాన్ని,లౌకికవ్యవస్థను పరిరక్షించుకునే ఆశయంతో కమ్యూనిస్టులు కంకణబద్ధులు కావలసినతక్షణవసరంఉందని అన్నారు.అనంతరం పార్టీ నియమాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయ కులు బి.వేణు గోపాల్ రెడ్డి,ఎస్. సలీం భాషలు,సిపిఐ మండల నాయ కులు, ఎం. అష్రఫ్అల్లీ,జవహర్ బాబు, యస్.ఖాదర్ బాషా, జి.నారాయణ స్వామి, ఎం. గంగులప్ప,దుమ్ము. బాబు, హబీబ్,గంగాధర్, షఫీ, రియాజ్,రెడ్డప్ప ,సావిత్రి ,సుజాత, వెంకట రమణ, గంగాద్రి,శేఖరలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈశ్వరి దేవి మఠంలో ప్రత్యేక పూజలు

ప్రత్యేక అలంకారం చేసిన ఆలయ అర్చకులు



**చిట్వేలి, మేజర్ న్యూస్** : చిట్వేలి మండల పరిధిలోని కె ఎస్ అగ్రహారం, గ్రామంలో వెలసిన ఈశ్వరి దేవి, మఠంలో శుక్రవారం, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగనాయకుల స్వామి, శిష్య బృందం అమ్మవారి కైంకర్యాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. అత్యంత శక్తివంతమైన ఈశ్వరి దేవి, ఆలయంలో ఉభయ దాతలతో అన్నదానాలు ప్రత్యేకపూజలు ఆలయంలో జరుగుతూ ఉంటాయి. విశేషంగా అమ్మవారిని సేవించేందుకు సుదూరప్రాంతాలనుండిఈ ఆలయానికి భక్తులు చేరుకుంటారు.ఉదయంనుండిఅమ్మవారికిఅభిషేకంఅనంతరం మహా మంగళ హారతి ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేస్తారు.

# ఉర్దూ భాషా అభివృద్ధి, వికాసానికి నాదిర్షా వలి కృషి అమోఘం

– ఘనంగా సన్మానించిన ఉర్దూ ప్రముఖులు, ఉపాధ్యాయులు







**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఉర్దూ భాషా వికాసం,అభివృద్ధికి మదనపల్లె పట్టణానికి చెందిన ఉర్దూ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు,రూటా జిల్లా మాజీ ప్రధానకార్యదర్శి టి.అబ్దుల్ నాదిర్షా వలి కృషి అమోఘమని ఉర్దూ ప్రముఖులు పేర్కొన్నారు.గురువారం రాత్రి అన్నమయ్య జిల్లా కేంద్రం,రాయచోటి మక్తబ్ –ఇ –ఇందాదుల్ ఖురాన్ పంక్షన్ హాల్ నందు ఉర్దూ ఉపాధ్యాయుల సమక్షంలో నాదిర్షా వలిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ఉర్దూ ఉపాధ్యాయుడిగా,రూటా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాదిర్షా వలి ఉర్దూ భాష అభివృద్ధికి విశేషమైన కృషిచేశారన్నారు. జాతీయ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడమే ఉర్దూ భాష అభ్యున్నతికి ఆయన చేసిన సేవలకు నిదర్శనమని కొనియాడారు.ఉర్దూ భాషకు ఆయన సేవలు మరింత అవసరమన్నారు.భవిష్యత్తులోఆయన మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం నాదిర్షా వలి మాట్లాడుతూ ఉర్దూ భాషఅంటే తనకు అంతులేని అభిమానమని,ఆ అభిమానమే తనను ఈస్థాయికి తీసుకొచ్చిందన్నారు.ఉర్దూ ప్రముఖులు,ఉపాధ్యాయులు తనపై చూపిన అభిమానం చిరకాలం గుర్తుపెట్టుకుంటున్నానన్నారు.ఇదేస్ఫూర్తితో ఉర్దూ భాష పూర్వవైభవానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ షేక్ మహమ్మద్ అబ్బాస్ ను సత్కరించిన జాతీయ కాంగ్రెస్ పార్టీ



**రామాపురం, మేజర్‌న్యూస్ :** డాక్టర్ షేక్ మహమ్మద్ అబ్బాస్ 2025లో ఎన్టీఆర్ డెంటల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ సెంటర్ హైదరాబాద్ నుండి గోల్డ్ మెడల్ సాధించినందుకు జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ జనరల్ సెక్రటరీ షేక్ అల్లా బకాష్ , మాజీ యువజన కాంగ్రెస్ నాయకుడు ఫయాజ్ , మాజీ పట్టణ అధ్యక్షుడు ఫారుక్ , జిల్లా సెక్రెటరీ ఆఫీజుల్లా, ఎస్ ఎస్ భాష, ఐ యూ ఎం ఎల్ డాక్టర్ సుహెల్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ సుహేల్ పలువురు ప్రముఖులు రాయచోటి పట్టణంలోని డాక్టర్ నివాసానికి వెళ్లి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అల్లా బకాష్ మాట్లాడుతూ మరిన్ని డాక్టర్ వృత్తిలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన అన్నారు. రాయచోటి పట్టణంలో డెంటల్ ఆసుపత్రిని ప్రారంభిస్తే తమ కు పూర్తి సహకారాన్ని అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లు పరిశీలించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**సంబేపల్లి మేజర్‌న్యూస్** : దేవ రాయి నల్ల గంగమ్మ తల్లి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహించే కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. డిసెంబర్ 28న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి. మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు. వేదిక ప్రాంగణం ఏర్పాట్లు, భోజనఏర్పాట్లు తదితరఅంశాలపై ఆలయ కమిటీ చైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్ తో చర్చించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు నల్ల గంగమ్మ ఆలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన పలు అంశాలపై చర్చించారు. భక్తుల సౌకర్యార్థం గదుల ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించి వసతులు కల్పించే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీమండల శాఖ అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి టిడిపి పార్టీమండల శాఖ అధ్యక్షుడు యనమల మదనమోహన్ మాదం బసిరెడ్డి, ఈశ్వరయ్య, హేమంత్ కుమార్, హరిప్రసాద్ యాదవ్, కిషోర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# బడి బయట పిల్లలు పాఠశాలకు రావాలి

మండల విద్యాశాఖ అధికారి ఖాజా మొహిద్దీన్



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** బడి బయట పిల్లలు పాఠశాలకు సక్రమంగా హాజరు కాని విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై వారికి పలు సూచనలు సలహాలు అందించడం జరిగిందని. మండల విద్యాశాఖ అధికారి ఖాజా మొహిద్దిన్, వెల్లడించారు. శుక్రవారం, మండల పరిధిలోని తిమ్మాయిపాలెం ,పంచాయతీ ఇందిరమ్మ ఎస్టీ కాలనీలో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ శాతం గిరిజన కాలనీలో నివాసముంటున్న పిల్లలు బడి ఈడు కొచ్చిన పిల్లలు బడిలో ఉండాలని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆ కాలనీకి వెళ్లి పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలకు పంపాలని అలాగే ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టే తల్లికి వందనం విద్యార్థి మిత్ర వంటి ప్రభుత్వ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని విద్యార్థుల సమగ్ర విద్యాభివ ృద్ధికి తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. బడి ఈడు పిల్లలు బడికి వెళ్లేలా తల్లిదండ్రుల చొరవ అవసరమన్నారు. చదువుకుంటే పిల్లలకు జ్ఞానం విజ్ఞానం సమకూర్తాయని వయసుకు వచ్చాక వారి జీవనానికి చదువు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎస్ టి కాలనీ వాసులకు ప్రభుత్వం అన్ని విధాల సమకూరుస్తుందని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఎం టి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు గౌరీ వరప్రసాద్, కాలనీలో నివాసం ఉంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించండి

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** తమ గ్రామంలో గత కొద్ది రోజులుగా నెలకొనిఉన్నతాగునీటిసమస్యనుపరిష్కరించాలని ఎంపీడీవో వెంకట సుబ్బారెడ్డి ఈవో ఆర్ డి సునీల్ కుమార్ కు స్థానిక ప్రజలు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామం చిన్న జంగంపల్లి చెందిన గ్రామ ప్రజలు శుక్రవారం సంబేపల్లి ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి అధికారులకు వినతిపత్రం అందజేశారు. తమ గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో నీటి సమస్య ఏర్పడినట్లు తెలియజేశారు. విద్యుత్ లైన్‌లకు చెట్లు కొమ్మలు అడ్డు రావడంతో సమస్య ఏర్పడినట్లు అధికారుల ద ృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ సిబ్బంది మాత్రం చెట్లు కొమ్మలు తొలగించేంతవరకు సమస్యను పరిష్కరించమని తెలిపారని అధికారుల దృష్టికి గ్రామ ప్రజలు తీసుకొచ్చారు. స్పందించిన అధికారులు తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలిపారు. స్పందించిన ఎంపీడీవో తన సిబ్బందితో గ్రామానికి వెళ్లి పరిశీలించారు.



## వైకుంఠ ఏకాదశి రోజున భక్తులకు ప్రత్యేక దర్శనం



**నందలూరు మేజర్ న్యూస్:** మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రం అయిన శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం లో మంగళవారం వైకుంఠ ఏకాదశి (30-12-25) నీ పురస్కరించు కొని తెల్లవారుజాము (ఉదయం) 1.30 గంటల నుండి శ్రీ సౌమ్య నాథ స్వామి దర్శనంకు అవకాశం ఇవ్వనున్నట్లు టెంపుల్ అధికారి దిలీప్ తెలిపారు. వైకుంఠ ద్వారం లో స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రతికా ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భక్తుల వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎక్కడ అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు.

## పీలేరు పంచాయతీ వారు చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలు రూ.17 కోట్ల 76 లక్షలు.



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా నియోజకవర్గము కేంద్రమైన పీలేరు గ్రామపంచాయతీ వారు చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలు17 కోట్ల 76 లక్షల రూపాయలు ఉన్నాయని ఆ శాఖ సహాయ గణాంక అధికారిని వివరణ కోరగా పై సమాధానం చెప్పారు. రెండు సంవత్సరాలకు మునుపు ఆయ గ్రామ పంచాయతీల నిధుల నుండి బకాయిలు చెల్లించేవారని టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యుత్ బకాయిలన్నీ ప్రభుత్వమే చెల్లిస్తూ ఉన్నదని వివరణ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డిని వివరణ కోరగా బకాయిలను చెల్లించడం ప్రభుత్వ బాధ్యతాన్ని పీలేరు పంచాయతీ పరిధిలో ఇండ్ల సంఖ్య వీధుల సంఖ్య పెరిగాయని వీధిలైట్లు బోరు మోటార్లు ఆరో ప్లాంట్ల సంఖ్య పెరగడంతో విద్యుత్ కర్చు ఎక్కువగా వస్తున్నదని ప్రతి వీధిలో దీపాలను వేయుటకు ఆర్పుటకు స్విచ్లు ఉన్నాయని అయితే ఆ వీధివాసులు ఎవరు పట్టించుకోవడంలేదని విద్యుత్ శాఖ వారే ఆన్ ఆఫ్ చేయడంతో వినియోగం ఎక్కువగా వస్తూ ఉన్నదని ఈవో బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

## కొత్త రేషన్ కార్డు ఉండి గ్యాస్ కనెక్షన్ లేని వారు అర్హులు

**రామాపురం, మేజర్ న్యూస్:** రామాపురం టమండలంఊ వీరబల్లి టమండలంఊ గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. గ్యాస్ కనెక్షన్‌లేని కుటుంబాలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఫ్రీ కనెక్షన్‌లు ఇవ్వబడును. కొత్త రేషన్ కార్డు వచ్చి రేషన్ కార్డులో ఎంతమంది ఉన్నా ఎవరికి గ్యాస్ కనెక్షన్ లేకుండా ఉంటే ఆ కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ ఇవ్వబడును. దరఖాస్తుదారులు మా గ్యాస్ ఆఫీస్ వచ్చి రేషన్ కార్డ్ రేషన్ కార్డు లో ఉండే అందరివి ఆధార్ కార్డులు క్యాస్ట్ సర్టిఫికెట్ ఇన్కమ్ సర్టిఫికెట్ (2) రెండు ఫోటోలు బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్. ఒక సెట్ జిరాక్స్ కాపీలు ఇవ్వవలెను. గతంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద కనెక్షన్ పొందిన ఈ నవంబర్ 25 నుంచి ఈ కే వై సి చేయించుకోవాలి.అదే విధంగా ప్రతి సంవత్సరం ఈ కేవైసి చేయించాలి ఈ కేవైసీ కాని వారికి సబ్సిడీ అమౌంట్ పడదు. ఫ్రీకనెక్షన్లు ఎలిజిబిలిటీ ఉన్నవారు కనెక్షన్లు ఇస్తున్నాము త్వరపడండి టైం అయిపోయిన తర్వాత వచ్చి కనెక్షన్ కావాలంటే మా చేతిలో ఏమీ ఉండదు అంతా ఆన్లైన్ అనిఅన్నారు.సింగిల్ రేషన్ కార్డుఉన్నవారు అనర్హులు అన్నారు.

## మతం మారేది లేదు... మరణానికైనా సిద్ధమే



**వీరబల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని సానిపాయి పంచాయతీ వైష?వి స్కూల్లో బిజెపి మండల అధ్యక్షుడు అనంతరాజు ఆధ్వర్యంలో వీర్ బాల దివాస్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.. ఈ సందరేగా అనంతరాజు మాట్లాడుతూ మతం మారేది లేదు మరణానికైనా సిద్ధమే అని పసిప్రాయంలోని మరణాన్ని చిరునవ్వుతో ఆహ్వానించిన బాబా జోరావర్ సింగ్, బాబా ఫతేసింగ్ బలిదానం గురించి తెలిసినవారు చాలా తక్కువ అన్నారు. వాళ్ల సమాధి స్థలం ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన స్థలం అన్నారు. నవాబు పిల్లలను మీరు ఇస్లాం మతం స్వీకరించమని ఒత్తిడి చేశారు. పిల్లలు నిరరేయంగా పెద్ద గొంతుతో మేం గురు గోవింద సింగ్ పుత్రులం అన్నారు. గురు తేజ్ బహదూర్ హిందూ ధర్మాన్ని రక్షించడానికి బలిదానం చేశాడు అన్నారు. మా ధర్మాన్ని ఎప్పటికీ వదులుకోమో మాకు ధర్మం ప్రాణం కంటే ప్రియమైనది అని పలుకారు అని తెలిపారు. సిక్కుల పదవ గురువు గురు గోవింద సింగ్ ఈ ఇద్దరు చిన్న కుమారులు చూపిస్తున్నా సాహసం మన గుండెల్లో స్ఫూర్తిని రగిలిస్తుంది అన్నారు. 7,9 ఏండ్ల ప్రాయం .. ఆటలు పాటలతో గడపాల్సిన ఆ పసి వయసులో మరణం కండ్ల ముందు కనిపిస్తున్న చెరగని చిరునవ్వుతో ధర్మాన్ని కాపాడిన ఆ వీర కిషోరాలే బాబా జోరావర్ సింగ్, బాబా ఫతేసింగ్, వీరి త్యాగాన్ని స్మరిస్తూ కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 26 ను 'వీర్ బాల్ దివాస్' గా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మైలపల్లికి విద్యుత్ అంతరాయం

**-మొలకలు నాటేందుకు నీరు లేక ట్యాంకర్‌తో మొలకలు నాటుతున్న రైతులు**

**-మా కష్టాలను గుర్తించండి అంటూ వేడుకోలు**

**-రైతు యారాసి భార్గవ్**





**చిట్వేలి, మేజర్ న్యూస్:** ఇటు మధ్యకాలంలో వర్షాలు కురిసాయి పంటలు వేసేందుకు రైతులు దుక్కులు దున్ని సిద్ధం చేసుకుంటున్న పొలంలో బొప్పాయి, చవక, మొలకలు నాటేందుకు పొలం వద్దకు తెచ్చి పెట్టుకుని ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. చిట్వేలి మండల పరిధిలోని మైల పల్లె గ్రామ సమీపాన ఉన్న పొలాలకు వచ్చే కరెంటు అంతరాయం రావడంతో మూడు పేసుల కరెంటు లేకపోవడంతో రైతుల మోటర్లు ఆన్ కాలేదు ఇదే నేపథ్యంలో విద్యుత్ శాఖకు సంబంధించిన కాంట్రాక్టర్లు ఆ గ్రామ సమీపాన ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు కొత్త కనెక్షన్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. కరెంటుకార్మికులు గత వారం రోజుల నుండి ఆ ప్రాంతంలో మూడు పేసుల కరెంటు లేక మొలకలు నాటే రైతులు నానా కష్టాలు పడుతున్నారు. శుక్రవారం, ఆ గ్రామ సమీపాన తన పొలంలో చవక మొలకలు నాటేందుకు ఆ ప్రాంతంలోని మైలపల్లి అరుంధతి వాడకు చెందిన యా రాసి భార్గవ్ ,అనే రైతు ట్యాంకర్ తో నీరు తెచ్చుకొని మొలకలు నాటుకునే పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు 20 మంది కూలీలు ప్రతి మొలకకు నాటిన వెంటనే నీరు పోయకపోతే మొలక చనిపోతుందన్న ఆ రైతు బాధ ఎవరికి చెప్పుకోలేక ఆర్థిక పరిస్థితి సరిలేకున్న అప్పు చేసి మరి మొలకలు నాటాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇస్తాను సారంగా కనీసం రైతుకు రావలసిన తొమ్మిది గంటల కరెంటు కోతకు గురి కావడం మొలకలు నాటే సమయానికి కరెంటు లేకపోవడం ఆ ప్రాంతంలోని రైతులకు ఇబ్బందిగా మారింది. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని రైతులకు సహకరించాలని ఆ ప్రాంత రైతులు ఆ శాఖకు సంబంధించిన ఉన్నత స్థాయి అధికారిని కోరారు.

# సర్కిల్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**-పెండింగ్ కేసులు త్వరతగతిన పూర్తి చేయాలి..**

**-నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి..**

**-డిఎస్పి మహేంద్ర..**




**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు సర్కిల్ కార్యాలయాన్ని మదనపల్లి డిఎస్పి మహేంద్ర శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందరేగా డిఎస్పి స్టేషన్ రికార్డులను, కేసుల పరిష్కార విధానంపై ఆరా తీశారు.పెండింగ్ కేసులు త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందరేగా డిఎస్పి మహేంద్ర సర్కిల్ పరిధిలోని ఎస్సైలతో సమావేశం నిర్వహించారు.అనంతరం అయన మాట్లాడుతూ గ్రామాలలో కోడి పందాలు, జూదాల నిర్వహణ, నాటు సారా తయారీ, కరా?టక అక్రమ మద్యం అమ్మకాలపై నిషేధం ఉందన్నారు.ఎక్కడైనా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. టమోటా మార్కెట్ కు బయట ప్రదేశాల నుండి వచ్చే వ్యాపారుల వద్ద కచ్చితంగా ఆధార్ కార్డు లాంటివి ఏదైనా గుర్తింపు పొందినవి ఉంచుకోవాలన్నారు. ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు సంచరించినట్టు అనుమానం వస్తే తమకు సమాచారం అందించాలని తెలిపారు.మైనర్లు వాహనాలు నడిపిన వారిపై చర్యలు తప్పవని,వాహనాలు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని, హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అతివేగం ప్రాణాంతకమని వాహన చోదకులకు సూచనలు చేసి రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించే విధంగా వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.వాహనదారులు నిబంధనలు పాటించకపోతే జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.నూతన సంవత్సరం దృష్ట్యా రోడ్డుపై కేకులు కోయడం అల్లర్లు చేయడం,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం,మద్యం సేవించి వాహనాలు నడపడంలాంటి పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో సీఐ వెంకట్టేశులు, ఎస్సైలు పరమేష్ నాయక్,అనిల్ కుమార్, శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్త బండి వచ్చిందో బయటికి తీసుకు రారండోయ్

**-వినూత్న రీతిలో వీధుల శుభ్రం**



**చిట్వేలి, మేజర్ న్యూస్:** చెత్త బండి వచ్చిందోయ్ బయటికి తీసుకు రారండోయ్ అంటూ మైకు ద్వారా వీధులు శుభ్రపరిచేందుకు చిట్వేలి గ్రామపంచాయతీ వినూత్న రీతిలో చెత్త సేకరణ కార్యక్రమం ప్రతిరోజూ చేపట్టింది. ఈ నేపథ్యంలో చెత్త సేకరించే ట్రాక్టర్కు మైకును అమర్చి గ్రామపంచాయతీ ప్రజలకు చెత్తను తీసుకొని రారండోయ్ అంటూ మైకు ద్వారా వినిపిస్తూ వీధులు శుభ్రపరుస్తున్నారు. ఈ సందర్భంగా చిట్వేలి ఉపసర్పంచ్ చోడవరం ఉమామహేశ్వర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి రమణ, వారుమాట్లాడుతూ శుభ్రత పరిశుభ్రత అన్న నినాదం ప్రతి ఒక్కరిలోనూ ఉండాలన్నారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా చెత్త వేయడం వలన మన ఇంటి పరిసర ప్రాంతాలే అనారోగ్యాలు తెచ్చిపెట్టే స్థావరాలుగా ఏర్పడతాయన్నారు. వర్షాలు ముగిసిన తర్వాత గ్రామపంచాయతీలో తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి వీధులను శుభ్రపరుస్తున్నామన్నారు. చెత్త బండి వచ్చినప్పుడే పా పార్యశుద్ధ్య కార్మికులకు గ్రామపంచాయతీ ప్రజలు సహకరించాలని కోరారు. చెత్త బుట్టల ద్వారా ఇంటిలో ఉన్న చెత్త కార్మికులకు అందిస్తే బాగుంటుందని వారు ప్రజలను కోరారు. వీధులమ్మిడే ఎక్కడపడితే అక్కడ చెత్త పడవేస్తే అది మన పిల్లలకు మన పెద్దలకు అనారోగ్యాన్ని తెచ్చి పెట్టే ప్రమాదం ఉందని చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు శుభ్రపరిచే కార్యక్రమాలను స్వచ్ఛ చిట్వేలిగా గ్రామపంచాయతీని చేయాలన్న ప్రజల సహకారంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా పూసా మోహన్ రెడ్డి

### - శుభాకాంక్షలు తెలిపిన నాయకులు,కార్యకర్తలు



**కురబలకోట,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,పిచ్చలవాండ్లపల్లెకు చెందిన పూసా చంద్రమోహన్ రెడ్డి ఎంపికయ్యారు.ఈ నేపథ్యంలో పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వీరవిధేయుడుగా,క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా చంద్రమోహన్ రెడ్డి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.తంబళ్లపల్లె నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఆయన తన వంతు కృషిచేశారని ప్రశంసించారు.ఆయన పార్టీకి చేసిన సేవలకు గుర్తించి రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడి పదవికి ఎంపిక చేయడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు.అనంతరం పూసా మోహన్ రెడ్డి మాట్లాడుతూ మా పూర్వీకుల నుండి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నామన్నారు.మా తాత స్వర్గీయ ప్రెసిడెంట్ సిద్ధారెడ్డి 9 ఏళ్లపాటు సర్పంచుగా విశేషమైన ప్రజాసేవ చేశారని గుర్తుచేశారు.ఆయన స్ఫూర్తితో తాను తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ,ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు.టిడిపిలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని,ఇందుకు తానే నిదర్శనమని చెప్పుకొచ్చారు.రాజంపేట పార్లమెంటు పరిధిలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.తనకు ఈ పదవి రావడానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి లోకేష్ బాబు,పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబుకు మరియు పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

## భారత్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో వీర్ బాలదినోత్సవం

### - ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ రెడ్డిశేఖర్



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: పట్టణంలోని భారత్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో వీర్ బాలదినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ హాజరయ్యారు. ఇందులో భాగంగా పిల్లలు రాణి ఝాన్సీ లక్ష్మీభాయ్,భగత్ సింగ్,వీర సావర్కర్,కన్నెగంటి హనుమంతు,ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్,రాణి రుద్రమ్మ,మహాత్మా గాంధీజీ మొదలగు వేషధారణలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గురు గోబింద్ సింగ్‌జీ కుమారులు బాబా ఫోజ్ సింగ్,బాబా జోరావర్ సింగ్,బాబా ఫతే సింగ్‌లు చిన్న వయస్సులోనే (9,7,5 సంవత్సరాలు) సిక్కు మతాన్ని రక్షించడానికి తమ ప్రాణాలను అర్పించారు.చాముండి దేవి యుద్ధం (1705) తర్వాత గురు గోబింద్ సింగ్‌జీ కుటుంబం విచ్ఛిన్నమైంది.మొఘల్ సైన్యం చమ్కౌర్‌లో వారిని చుట్టుముట్టింది.ఈ సమయంలో బాబా ఫోజ్ సింగ్,బాబా జోరావర్ సింగ్,బాబా ఫతే సింగ్‌లు తమ తాత (మాతామహుడు) గోడీ సింగ్‌తో సహా మోగల్ సైన్యం నుండి తప్పించుకున్నారు.కానీ పఠాన్ సైనికుడు గమన్ ఖాన్ వారిని పట్టుకుని,సిర్హింద్ నవాబు వజీర్ ఖాన్‌కు అప్పగించాడు.వజీర్ ఖాన్ వారిని బలవంతంగా ఇస్లాం మతంలోకి మారమని కోశాడు.కానీ,ఈ వీర బాలకాంద్రు సిక్కు మతాన్ని వదలలేదు.చివరకు వజీర్ ఖాన్ జీవించి ఉన్నప్పుడే గోడలో సజీవ సమాధి చేయాలని ఆదేశించాడు.బాబా ఫోజ్ సింగ్,బాబా జోరావర్ సింగ్,బాబా ఫతే సింగ్‌లు తమ ప్రాణాలను అర్పించారన్నారు.

## కారుమంచి సుబ్బమ్మ భౌతిక కాయానికి నివాళులుఅర్పించిన ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం మైసూరువారిపల్లి వాస్తవ్యులు సర్పంచ్ కారుమంచి సంయుక్త అత్త కారుమంచి సుబ్బమ్మ మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శాతంశెట్టి నాగేంద్ర, పగడాల చంద్రశేఖర్ , పగడాల వెంకటేష్, జోగినేని మనీ , కూటమి నాయుకులు పాల్గొన్నారు.



## జిల్లా సాధన కోసం 25 రోజులుగా చేస్తున్న కృషి ఫలించేనా?

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు రాజంపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న గత 25 రోజులుగా చేస్తున్న కృషి ఫలించేనా అని, దాని కోసం కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు వివిధ రకాల విన్యాసాలతో చేసిన కృషిని బూడిద పాలేనా అని కొందరు ఆవేదన చెందుతున్నారు.ఏ రాజకీయ నాయకులు గాని ఎంపీ గాని ఎమ్మెల్యే గాని ఎమ్మెల్సీ గాని ఇన్చార్జిలు గాని, మాజీ ఇన్చార్జి లు గాని పదవులు ఉన్న నాయకులు గాని జిల్లా వస్తుందా రాదా అనే కోణంలో ఎవరే గాని నోరు మెదపలేదని నియోజకవర్గంలో కొందరు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. రాజంపేట జిల్లా సాధన కోసం 25 రోజులుగా రాజంపేట చిట్వేలి ఓబులవారిపల్లె పెనగలూరు కోడూరు మండలాలలో చేస్తున్న ర్యాలీలు దీక్షలు జిల్లా ప్రకటించుకుంటే చేసినవన్నీ బూడిద పాలేనని విమర్శకులు వాదనలు వినిపిస్తున్నాయి.మన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి జిల్లా కోసం పార్లమెంట్ లో ఎందుకు వాధించలేదని రాజంపేట పరిసర ప్రాంతాల నుండి రైల్వే కోడూరు వరకు గుసగుసలు వెల్లువెత్తుతున్నాయి. పార్టీలకతీతంగా ర్యాలీలు రాస్తారోకోలు, దీక్షలు చేపడుతున్న నాయకుల్లో చలనం లేదని నియోజకవర్గంలోని ప్రజలు వాపోతున్నారు .ఎవరి గోల వారిదే అన్న చందంగా తయారవుతున్నారని విమర్శలు లేకపోలేదు.కొన్ని ప్రాంతాల్లో అయితే తొందరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు కోసం వచ్చే నాయకులని నిలదీయాలని మూకుమ్మడిగా ఉన్నట్లు సమాచారం కూడా ఉంది.ఏది ఏమైనప్పటికీ అధికార నాయకులు గట్టిగా పట్టు బడితే జిల్లాను సాధించుకోవచ్చునని ఆశా భావాన్ని వ్యక్తం చేస్తున్నారు.రాజంపేట జిల్లా కేంద్రంగా చేయాలని రాజంపేట పరిసర ప్రాంతాలలో అన్ని మండలాలతో సహా ర్యాలీలు దీక్షలు, మేము సైతం అంటున్నా విలేకరులు వారి కృషి నిర్ధారణ జరిగేనా విద్యార్థుల సైతం నినాదాలతో గత 25 రోజులుగా రాజంపేట జిల్లా కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. మాకు జిల్లా వచ్చి మా బతుకులు తెల్లేరాతాయనని ఆవేదన వెలిబుచ్చుతున్నారు.

## ఎస్సై కు టీటీడీ డైరీ, క్యాలెండర్ బహుకరణ

**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె ఎస్సై అనిల్ కుమార్ కు టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి కోసువారిపల్లి వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ టీటీడీ కి చెందిన డైరీ తోపాటు నూతన సంవత్సర క్యాలెండర్ను బహుకరించారు. శుక్రవారం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి మండలంలో అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి సహకరించాలన్నారు. ఎస్సై వారిని అభినందించి మండలంలో నేర రహిత సమాజానికి అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కృష?మూర్తి నాయుడు,వెంకటరెడ్డి, పురుషోత్తం, రామచంద్ర, బేరి శ్రీనివాసులు, కాలా నారాయణ, నరసింహులు, సోమశేఖర్,బురుజు వెంకటరమణ, సుధాకర్, జనసేన మండల నాయకుడు ఎద్దుల నరసింహులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ : తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి

**రాజంపేట,మేజర్ న్యూస్:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రజా దర్బార్ కార్యక్రమ లక్ష్యమనీ రాజంపేట టిడిపి ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు తెలియజేశారు.శుక్రవారం నాడు స్థానిక మండల పార్టీ కార్యాలయం నందు ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయన హామీ ఇచ్చారు.అదేవిధంగా స్థానిక నాయకులు,అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని చమర్తి తెలియజేసారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అంతకముందు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను చమర్తి జగన్ మోహన్ రాజు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో అయన వెంట పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## వంగవీటి మోహనరంగాకు నివాళులర్పించిన నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు స్థానిక శివాలయం సెంటర్లో కీర్తిశేషులు వంగవీటి మోహన్ రంగ 37వ వర్ధంతి సందర్భముగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నా చెన్నంశెట్టి శెట్టి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా ఆయన అభిమానులు మరియు రైల్వే కోడూరు పట్టణంలో ఆయనకు ఘనంగా బాణసంచా పేలుస్తూ నాయకులందరూ ఆయనకు ఘన నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. అన్నమయ్యజిల్లా రాధా రంగా మిత్ర మండలి అధ్యక్షులు మద్రి రెడ్డి ప్రసాద్,రైల్వేకోడూరు గౌరవ అధ్యక్షులుచెన్నం శెట్టి చలపతి,కోడూరు అధ్యక్షులు చెన్నం శెట్టి శ్రీనివాసులు,భాస్కర్,మందల నాగేంద్ర, రమేష్, వంశీ, ఎంపీటీసీ మల్లికార్జున, రత్తయ్య, అంకెపల్లి అఖిల్, వాసా బాబు మొదలగువారు పాల్గొన్నారు.



# రైల్వే కోడూరులో ప్రజా దర్బార్

పరిష్కారం దిశగా టిడిపి ఇన్చార్జి



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు రాఘవరాజుపురం టీడీపీకార్యాలయంలో ప్రజాదర్బార్‌కార్యక్రమం నిర్వహించారు.ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించి, ఆయా సమస్యలను పరిష్కరించిన టీడీపీ పార్టీ ఇంచార్జ్‌కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పరిష్కరించారు.రైల్వే కోడూరు మండలంలోని రాఘవరాజుపురం, తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొని నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చినభూఆన్లైన్ సమస్యలు, విద్యుత్‌సమస్యలు ,రోడ్డు, త్రాగునీటి సమస్య, పెన్షన్లుఆయాసమస్యలపైఅర్జీలు స్వీకరించి, ఫోన్ ద్వారా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన న్యాయపరమైన సమస్యలపై విచారణ చేపట్టి ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం

**పెనగలూరు, మేజర్‌న్యూస్** :అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలంలోని హీరా ప్రైవేట్ స్కూల్‌లో విద్యార్థులకు ఉపయోగపడేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనగలూరు ఎస్సై రఘురాం, శక్తి టీం సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొని పలు కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రధానంగా మహిళలు, బాలికల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్ వినియోగం గురించి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో యాప్ ద్వారా ఎలా సహాయం పొందవచ్చో ప్రత్యక్షంగా వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు తెలియజేశారు. రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించారు.ఇక సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, అనవసర లింకులు క్లిక్ చేయడం వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. పిల్లలపై లైంగిక నేరాలను అరికట్టేందుకు అమలులో ఉన్న పోక్సో చట్టం, దాని కఠిన నిబంధనలు, బాధితులకు లభించే రక్షణపై కూడా వివరించారు.విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని, తమ భద్రతను తామే కాపాడుకునేలా బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ధైర్యం, చట్టపరమైన జ్ఞానం పెంపొందిస్తాయని పాఠశాల యాజమాన్యం అభిప్రాయపడింది. కార్యక్రమం చివర్లో విద్యార్థుల సందేహాలకు పోలీసులు సమాధానాలు ఇచ్చారు.



# బడుగు,బలహీన,మైనార్టీ వర్గాలకు టిడిపిలో పెద్దపీట

- రాజంపేట పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ వెల్లడి - పార్లమెంట్ పరిధిలో పలు బాధ్యతలు చేపట్టిన వారికి ఘనసన్మానం





**మదనపల్లె,మేజర్ న్యూస్** : తెలుగుదేశం పార్టీలో బడుగు,బలహీన,మైనార్టీ వర్గాలకు ప్రాధాన్యత ఉటుందని టిడిపి సీనియర్ నాయకులు,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.రాజంపేట పార్లమెంట్ కమిటీలో మదనపల్లి,తంబళ్లపల్లె నియోజకవర్గాల నుండి పార్టీ అధిష్టానం పలువురికి చోటు కల్పించింది.శుక్రవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ టిడిపి కార్యాలయం నందు కొత్తగా ఎంపికైన పార్లమెంట్ కమిటీ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి, పూలమాల, శాలువాలతో వారిని సన్మానించారు.ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,పార్లమెంట్ ఉపాధ్యక్షులు తలారి రాధ,పూస చంద్రమోహన్ రెడ్డి,పార్లమెంట్ అధికార ప్రతినిధి విజయమ్మ, పార్లమెంట్ మీడియా కో-ఆర్డినేటర్ ఎం.శ్రీపతిలకు శుభాకాంక్షలు తెలిపారు.కొత్త టీంకు రాజంపేట పార్లమెంటు పరిధిలో పార్టీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.ఏ ఎన్నికలైన, ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పార్టీ విజయం కోసం ఎమ్మెల్యే నాయకత్వంలో మీతో కలిసి పని చేయడానికి సిద్ధమని వెల్లడించారు.పార్లమెంట్ కొత్త కమిటీలో మహిళలకు పెద్దపీట వేయడంతోపాటు పార్టీ కోసం విధేయులుగా సేవలు అందించిన వారికి అవకాశాలు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.తెలుగు దేశం పార్టీ అంటేనే కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపునిచ్చే పార్టీ అని,బడుగు, బలహీన వర్గాల పార్టీగా ప్రజల మన్ననలు అందుకున్నదని గుర్తుచేశారు.అదేవిధంగా రాజంపేట పార్లమెంట్ కమిటీలో సమప్రాధాన్యతను కల్పించారని ప్రశంసించారు.అనంతరం పఠాన్ ఖాదర్ ఖాన్,తలారి రాధ,విజయమ్మ,చంద్రమోహన్ రెడ్డి, శ్రీపతిలు మాట్లాడుతూ పార్టీలో తమ సేవలను గుర్తించి అధిష్టానం తమకు బాధ్యతలు అప్పగించటం పట్ల ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.పార్టీని పార్లమెంట్ పరిధిలో ముందుకు నడిపించడానికి పార్టీ శ్రేణులు అందరితోనూ మరియు ప్రజా ప్రతినిధులు,ఎమ్మెల్యేలతో తాము కలసి సమన్వయం చేసుకుంటూ ముందుకు నడిపిస్తామని స్పష్టం చేశారు.త్వరలోనే పార్లమెంట్ అధ్యక్షులతో కలిసి నూతన కార్యాచరణతో అన్ని నియోజక వర్గాలలోను పర్యటించి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు.తమకు ఈ పదవులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా,ఇతర పార్టీ ప్రముఖులకు పేరుపేరునాకృతజ్ఞతలుతెలియజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాటకొండ మధు బాబు,గండికోట గణేష్,గోపాల్, రాజన్న, మల్లికార్జున,విద్యాసాగర్,ఉషాతోపాటు మహిళా నాయకులు,పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెమెడియల్ టీచింగ్‌తో పది విద్యార్థుల గ్రేడులు పెంచండి

జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ



**సంబేపల్లి,మేజర్‌న్యూస్** : పదవ తరగతి విద్యార్థుల గ్రేడులను మెరుగుపరచడానికి రెమెడియల్ టీచింగ్ ను ఒక సాధనముగా ఉపయోగించాలని జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పాఠశాల విద్యాశాఖ అమలు పరుస్తున్న 100 రోజుల కార్యచరణ ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు . ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల మార్కులను పరిశీలలించి, గ్రేడులను విశ్లేషించారు. సి, డి గ్రేడ్ విద్యార్థులకు నిర్వ హిస్తున్న పునరభ్యసన తరగతులపై ఆరా తీశారు. గ్రేడులను మెరుగు పరిచే విధంగా పునరభ్యసన తరగతుల ప్రణాళికలు రూపొందించుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు పాఠశాలకు గైర్హాజరు కావద్దని విద్యార్థులకు తెలిపారు.ప్రతిరోజు క్రమం తప్పక పరీక్షలు రాయాలని, ఒక పరీక్షకు మరో పరీక్షకు పురోగతి సాధించేటట్లు చదవాలని విద్యార్థులకు సూచిం చారు. బాధ్యతాయుతంగా చదివినట్లయితే మంచి మార్కులు సాధించడంతోపాటు, మంచి భవిష్యత్‌ఉంటుందన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు హేమ ప్రశాంతి, ఉపాధ్యాయులుమార్లఓబుల్‌రెడ్డి,రవిశంకర్, బాల గంగాధర్,దేవప్రసాద్‌రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి



- విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : కళాశాల అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు,వాటి ఖర్చులు,బిల్లులు కమిటీ ఇతర వివరాలు సమాచార హక్కు చట్టం -2005 ప్రకారం అడిగితే ఇంత వరకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మీద ఆర్.జె.డి,కమీషనరుకి ఫిర్యాదు చేయడం జరిగింది.వెంటనే కమీషనర్ వారి కార్యాలయం నుండి లెటర్ రావడం జరిగింది.అయిననూ చట్టాన్ని పట్టించుకోకుండా మాకు తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగిందని,అంతేకాకుండా చట్టం నిర్దేశించిన సమయంలో నేను దరఖాస్తు ద్వారా అడిగిన సమాచారం ఇవ్వకుండా నన్ను తప్పుదోవ పట్టించారు.సమాచారం ఇవ్వలేదంటే కళాశాలలో ఆర్థిక,పరిపాలన రికార్డులను సక్రమంగా నిర్వహించలేదనే అనుమానం మాకు కలిగింది.అందులో భాగంగా నేడు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,మదనపల్లికు వచ్చి విచారణ చేయగా వారికి వ్రాత పూర్వక ఫిర్యాదు చేయాలని అడుగగా వచ్చిన కమిటీ వారు తిరస్కరించడం జరిగింది.దీన్ని బట్టి చూస్తే జోన్ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలల్లో నామమాత్రంగా పర్యవేక్షణ జరుగుతోందని,వారి వ్యక్తిగత పరిచయాలతో చూసీ చూడనట్టు ఆర్.జె.డి వ్యవహరిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయి.అందుకే కళాశాలలో ఏదైనా పారదర్శకంగా సమాచారం ఇస్తే ప్రిన్సిపాల్ నిజాలు బయటకు వస్తాయ న్నారు. జరిగినసంఘటనమీద వెంటనే ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమీషనర్,ఆర్.జె.డికి వ్రాత పూర్వకంగాఫిర్యాదులుచేయడం జరిగింది.ముఖ్యంగామేము చేసే విజ్ఞప్తి ఏమిటంటే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విషయం మీద వెంటనే ఉన్నత స్థాయికమీషన్‌నియమించి విచారణ జరిపి చట్టాన్ని అతిక్రమించినప్రిన్సిపాల్‌మీదచట్టపరమైన, క్రమశిక్షణ,శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్తన్న,రాజా, ఎరుకల మహిళా నాయకురాలు పి.వసంత, జనార్దన్,అక్బర్,పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించండి

- డ్వాక్రా వీవోలకు అవగాహన కార్యక్రమం - హాజరైన ఎంపీడీఓ తాజ్ మస్రూర్



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : పట్టణంలోని మండల సమాఖ్య కార్యాలయం నందు శుక్రవారం ఏకీకృత కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే),డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్,ఐవీఆర్ఎస్ కాల్స్,పెన్షన్స్ తదితర ప్రభుత్వ కార్యక్రమాలపై డ్వాక్రా వివోలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో తాజ్ మస్రూర్,ఏపీఎం కిజర్,గ్రామ సచివాలయాల పర్యవేక్షణ అధికారి తిరుపాల్ నాయక్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ కార్యక్రమాలపై వీవోలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అదేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలనుప్రజలచెంతకుచేరవేయాల న్నారు. ఇందుకు పంచాయతీ సిబ్బంది ,సచివాలయ సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రాజు,సీసీలు మరియు వివో లీడర్స్ పాల్గొన్నారు.

# మండల సమావేశంలో ఎంపీపీ వర్సెస్ ఉపాధి హామీ అధికారి



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు మండల అధ్యక్షుడు కంభం సతీష్ రెడ్డి ఉపాధి హామీ పథకం ఏపీవో అశోక్ రెడ్డి ల మధ్య తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి. శుక్రవారంఉదయంఎంపీడీవో కార్యాలయ సమావేశ హాలులో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీడీవో శివశంకర్ అధ్యక్షత వహించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. ఎంపీపీ సతీష్ రెడ్డి అడిగిన ప్రశ్నకు డొంకు తిరుగుడు సమాధానం ఇవ్వడంతో ఆయన ఆవేశ పరుడైనడు ప్రజా సంక్షేమ పనులు చేయటంలో ఇద్దరి బాధ్యత ఉన్నది. టిడిపి అధికారంలోనికి వచ్చిన తర్వాత బదిలీపై నీవు పీలేరు కి వచ్చావు. వైసీపీకి చెందిన ఎంపీటీసీలు ఈ కార్యాలయానికి వచ్చి రైతులకు సంబంధించిన ఉపాధి హామీ పనుల నిమిత్తం తెలిపితే సరైన సమాధానం ఇవ్వడంలేదని. గతంలో జరిగిన మూడు సర్వసభ్య సమావేశాలలో వారు ఫిర్యాదు చేసిన మీరు స్పందించకపోగా ప్రస్తుతం అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చే పద్ధతి ఇదేనా అని ఎంపీపీ ఆవేశంతో రెచ్చిపోయారు. ఎదురుగా కూర్చున్న సభ్యులుఅతనిఓదార్చిగ్లాసుతో నీళ్లు ఇచ్చి శాంతింపచేశారు. ఇది ఇలా ఉండగా ఉపాధి హామీ అధికారి కార్యాలయంలో ఎప్పుడూ ఉండడం లేదని గుమస్తాని అడిగితే క్యాంపుకు వెళ్లారని సమాధానం ఇస్తున్నారు. వర్షాలు పడ్డాయి చెరువులలో కుంటలలో బోరు బావులలో నీరు సమృద్ధిగా ఉన్నాయి. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఉపాధి హామీ పథకం కింద రైతులకు ఎంతవరకు సహాయం చేశారు, ఎన్ని ఎకరాలలో మొక్కలు చెట్లు నాటించారు. ఎంతమంది కూలీలకు ఉపాధి కల్పించినారు అనే విషయాన్ని సర్వసభ్య సమావేశంలో తెలియజేయాలి. ఒక అధికారిగా చెప్పే బాధ్యత నీపై ఉంది అలాకాకుండా ఏపీవో అశోక్ రెడ్డి సభను గౌరవించకుండా అధికార పార్టీ అండ ఉంది కదా అని మాట్లాడడంతో సభ్యు లందరూ విస్తుపోయారు. పీలేరు పంచాయతీ శ్రీనాథపురం కాలనీలోఆవు దూడలను వధిస్తూ వాటి విసర్జలను అక్కడే పడేయడంతో దుర్వాసన వస్తున్నదని మురికినీటి కాలువలలో నీరు నిల్వ ఉండడంతో దోమలు విపరీతంగా పెరిగాయని అధికారులు పట్టించుకోవడంలేదని, ఫాగింగ్ మిషన్లు ఉపయోగించడంలో నిరుపయోగంగా ఉన్నాయని ఎంపీటీసీ తెలపగా స్పందించిన కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మేళ్లచెరువు గ్రామంలో రెండు నెలలకు మునుపు వచ్చిన కొత్త రేషన్ కార్డులను వీఆర్వో కార్డుదారులకు ఇవ్వకుండా తన వద్దనే ఉంచుకున్నాడని మరో సభ్యుడు ఆరోపించాడు. ఈ సమావేశానికి విద్యుత్ శాఖ అధికారి ఖాదర్ ఇలాహి, గృహ నిర్మాణ శాఖ అధికారి రమణ, జిల్లాకు ఆప్షన్స్ సభ్యులు షేక్ షఫీ సాహెబ్, ఎంపీటీసీ సభ్యుడు నరసింహారెడ్డి, వైస్ఎం పీ పి హరిత మరియు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన నిసార్ అహ్మద్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి,పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుంగనూరు నియోజకవర్గం,ఈడిగపల్లి పర్యటనకు శుక్రవారం వచ్చిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత మదనపల్లె రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయడం,కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టడంలో నిసార్ అహ్మద్ ప్రజలకు చేరువయ్యాడని ప్రశంసించారు. నిసార్ అహమ్మదుతోపాటు మాజీ ఎంపి రెడెప్ప,నియోజకవర్గ పరిశీలకులు అనూష రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనాథ్ రెడ్డి,దండాల రవిచంద్ర రెడ్డి,భాస్కర్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,రాఘువ,ఈశ్వర్ నాయక్, యూనస్,మిలిటరీ మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విష్ణువర్ధన్ రెడ్డిని కలిసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** వైయస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార బీసీ సెల్ ప్రతినిధి సిద్దేల విజయభాస్కర్. శుక్రవారం దేవపట్ల గ్రామం ఆవుల వాండ్లపల్లి వారి నివాసంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలం కన్వీనర్ వడ్డీ వెంకటరమణా రెడ్డి కమలాపురం సహదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం, బర్రెలు కేసులో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



– ఒక వ్యక్తిపై పీడీ యాక్ట్ కేసు నమోదు సిఫార్సు – కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె, బలిజపల్లి గ్రామానికి చెందిన ఇద్దరి పాడి రైతులకు చెందిన 10 బర్రెలు 60 అక్రమ మద్యం స్వాధీనం చేసుకొని ముగ్గులు వ్యక్తులపై కేసు నమోదు నమోదు చేశామని కడప డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్ నందు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడప చెన్నై జాతీయ రహదారి కనుమల్లోపల్లి వద్ద, బలిజపల్లి గ్రామానికి చెందిన సుబ్బరాయుడు, నాగార్జున అనే ఇరువురు పాడి రైతులు బుధవారం గేదెలు మేపుకొని కట్టేసి ఉండగా గేదెల తలుగు తాళ్ళు తెంచి దొంగతనంగా తోలు కెళ్ళి ఇతర ప్రాంతాలకు తరలించిన ఘటనపై దర్యాప్తులో భాగంగా చాముండేశ్వరి పేట తనిఖీలు చేపట్టగా, నే క నా పురం క్రాస్ రోడ్ వద్ద గురువారం అక్రమ మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులు జనార్ధన్, చప్పిడి, వెంకటేష్, చప్పిడి, నరసింహులు వద్ద ఉన్న 60 మద్యంలిక్కర్‌బాటిల్స్‌స్వాధీనం చేసుకొని విచారించగా పాడి రైతులకు చెందిన బర్రెలు దొంగలించామని దర్యాప్తులో రుజువు కావడంతో పాడి రైతులు సుబ్బరాయుడు, నాగార్జున ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కోర్టుకు తరలింపు చేపట్టామని ఏ ,1 ముద్దాయి జనార్దన్ పై పలు పోలీస్ స్టేషన్లో 10 కేసులు నమోదయాయని అతనిపై పిడి, యాక్ట్ కేసు నమోదు కొరకై ఉన్నతాధికారులకు సిఫారస్ చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్, నరసింహారాజు, ఎస్సై మహమ్మద్ రఫీ, హెడ్ కానిస్టేబుల్ కొండయ్య స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# సిద్ధవటంలో మౌన దీక్ష : నల్ల బ్యాడ్జీలతో నిరసన

– ప్రజా ప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేయండి – మండల జేఏసీ పిలుపు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ఓట్ల కోసం విభజించి సిద్ధవటాన్ని రాజకీయంగా దోబూచులాట ఆడ వద్దని మండల జేఏసీ హెచ్చరించింది జిల్లా కేంద్రంగా పాలన చేసిన మండలాన్ని ఓట్ల కోసం రాజకీయ నేతలు విభజించు పాలించు అంటూ కడపలో పరిధిలో ఉన్న సిద్ధవటాన్ని అన్నమయ్య జిల్లా రాయచోటిలో విలీనం గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేసే అంతవరకు మా పోరాటం ఆగదని మండల జేఏసీ సభ్యులు పేర్కొన్నారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట జై జేఏసీ మౌన దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా జేఏసీ సభ్యుడు బండారురాజగోపాలయ్యమాట్లాడుతూ 18 రోజులుగా సిద్ధవటం మండలం కడప జిల్లాలో విలీనం కొరకై పోరాటాలు కొనసాగిస్తూ చలో కలెక్టరేట్ పిలుపుతో సిద్ధవటం ఒంటిమిట్ట ప్రజలు స్వచ్ఛందంగా వేలమందిపైగా వచ్చి అభ్యంత రాలు తెలిపారని కడప జిల్లాలో ఒంటిమిట్ట సిద్ధవటం మండలాలు విలీనం చేయకపోతే స్థానిక సంస్థల ఎలక్షన్స్‌లో పాల్గొనే ప్రసక్తి లేదని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ తమ పదవులకు రాజీ నామా చేసి మండల సాధన కొరకై పోరాటాలు చేయాలని జేఏసీ పిలుపునిచ్చింది గూడూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేసినట్టు సిద్ధపటాన్ని కడప జిల్లాలో విలీనం చేపట్టాలని రాజకీయాల ఓట్ల కోసం దోబూచు లాట చేస్తే ప్రజా ఆగ్రహం తప్పదని జేఏసీ నేతలు మండిపడ్డారు శనివారం చేపట్టబోయే జల దీక్ష కార్యక్రమానికి జడ్పిటిసి, ఎంపీటీసీలు సర్పం చులు, కూటమినేతలు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వచ్చి నిరసన కార్యక్రమం చేపట్టాలనిమండలజేఏసీనేతలు పాలెం నారాయణ, బండారురాజగోపాలయ్య,బాలుగారి వెంకట సుబ్బయ్య, పోలు వెంకటసుబ్బయ్య, వినోద్, అయ్యవారు నాయుడు, జి సిద్దయ్య తెలిపారు.

# నూతన సంవత్సరానికి హార్సిలీహిల్స్‌లో షరతులు

– మద్యం బాటిళ్లతో పట్టుపడితే అరెస్టులు
– మదనపల్లె డీఎస్పీ మహేంద్ర వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రముఖపర్యాటకకేంద్రం హార్సిలీహిల్స్ నందు నూతన సంవత్సరం – 2026 వేడుకలకు పోలీస్ శాఖ ఆంక్షలు విధిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు మదనపల్లె డి.ఎస్.పి మహేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు హార్సిలీ హిల్స్‌లో న్యూ ఇయర్ వేడుకలపైన పలు ఆంక్షలు అమలు చేస్తున్నా మన్నారు. ముఖ్యంగా డిసెంబర్31 ఉదయం నుంచి జనవరి 1 రాత్రి వరకు హార్సిలీహిల్స్ ద్విచక్రవాహనాలతోపాటు ఆటోల రాకపోకలపై నిషేధం కొనసాగుతుందన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించటం నిషేధమన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపర చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల మద్యం బాటిళ్లతో పట్టుపడితే కూడా కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. నూతనసంవత్సరవేడుకలుసందర్భంగాఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు డిఎస్పి తెలిపారు. బి.కొత్తకోట,సీఐ గోపాల్ రెడ్డి,ముదివేడు,పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ మహేంద్ర వెల్లడించారు.

# రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా నాగభూషణం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ యూనిట్ రెవెన్యూ అసోసియేషన్ ఎన్నికల గడువు ముగియడంతో 2025–2028 కాలానికి సంబంధించి కొత్త ఏపీఆర్ఎస్ఏ కలెక్టరేట్ యూనిట్ ఎన్నికలు శుక్రవారం నాడు అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలోఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ ఎన్నికలలో ప్రెసిడెంట్‌గానాగభూషణం,అడ్మినిస్ట్రే టివ్ అధికారి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శ్రావణి, ల్యాండ్ సెక్షన్‌సూపరింటెండెంట్, సెక్రటరీగా పి. వంశీకృష్ణ సీనియర్ అసిస్టెంట్ అలాగే ఇతర పదవులకు సంబంధించినఅధికారులనుకూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది. ఈఎన్నికలనుసక్రమంగా నిర్వహించుటకుకలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నఫణికృష్ణ,డిప్యూటీ తహసీ ల్దార్‌నిఎన్నికల అధికారిగాఅన్నమయ్య జిల్లా రెవెన్యూఅసోసి యేషన్ ప్రెసిడెంట్ నరసింహ కుమార్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు శుభాకాంక్షలు తెలియజేశారు.



సూర్య





## 30న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని పాటూరు గ్రామ పంచాయతీ లో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నందు ఈ నెల 30 వ తేదీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త యల్లమరాజు శ్రీనివాస రాజు తెలిపారు. మంగళవారం (30-12-25) తేదీ ఉదయం 9గంటల నుండి 11గంటల మధ్య స్వాలి వారి కళ్యాణం జరుగుతుందని, అనంతరం ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. సాయంకాలం గ్రామ పుర వీధుల్లో స్వామి వారి అంగరంగ వైభవంగా ఊరేగింపు జరుగుతుందని ఆలయ ధర్మకర్త తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలు పూజారి బండాత్మకూరు శివ కుమార్ శర్మ ఆధ్వర్యంలో జరుతుంది . మండలం లోని భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలి శ్రీనివాస రాజు కోరారు.

## వైభవంగా అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పూజలు..



**పెద్దతిప్పసముద్రం. మేజర్ న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండల కేంద్రంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత వీరు పాక్షేశ్వర స్వామి ఆలయంలో శివాలయం నిర్వాకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో శుక్రవారం సాయంత్రం 5:30 గంటలకు భక్తుల సమక్షంలో లక్ష్మి పార్వతి. అన్నపూరే?శ్వరి. ఉత్సవ విగ్రహాలకు అభిషేకం. పుష్ప యాగము. మహా మంగళ హారతి వివిధ పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఆలయ సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఏర్పాటు చేశారు.

## రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా అండ్లూరి నాగమునిరెడ్డి నియామకం

**సిద్ధవటం, మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం టక్కోలి గ్రామపంచాయతీకి చెందిన అండ్లూరి నాగమునిరెడ్డి కి రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షుడిగా పదవి పొందడం జరిగింది ఈ సందరరేగా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు



నాగ మునిరెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిరావేము నుండి పార్టీ కోసం పని చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలతో మమేకమై పార్టీని ముందుకు తీసుకెళుతున్న నాకు రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షులు పదవి ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి జగన్మోహన్ రాజు గారికి టిడిపి నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను నాకు అప్పగించిన ఈ పదవిని ప్రజల యొక్క కష్టనష్టాలను తీరుస్తూ ప్రజా సంక్షేమంలో టిడిపి చేస్తున్న అభివ ృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కూటమి ప్రభుత్వంలో అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకెళ్తానని వారు తెలియజేశారు.





## మిట్స్ వర్శిటీలో ఆర్టికల్ ప్రజంటేషన్ ఐపీఆర్ ప్రాముఖ్యతపై వర్క్షాప్

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఎంసిఏ విభాగం వారు జాతీయస్థాయి ఆర్టికల్ ప్రెజంటేషన్,పేపర్ పబ్లికేషన్స్ మరియు మేథో సంపత్తి హక్కుల (ఐపీఆర్) ప్రాముఖ్యత అనే అంశంపై రెండురోజుల వర్కుషాపును నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని తమిళనాడు రాష్ట్రం,తంజావూరులోని పెరియార్ మణియమ్మై ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నందు డైరెక్టర్-రీసెర్చ్ ట్రైనింగ్ అండ్ పబ్లికేషన్స్,ప్రొఫెసరుగా పనిచేస్తున్న డాక్టర్ బాలాకుమార్ పిచాయ్,బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ నందు ప్రొఫెసరుగా పనిచేస్తున్న డాక్టర్ కుమారన్ షణ్ముగం,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మరియు యూనివర్సిటీ అడ్వైజర్ ఆర్ అండ్ డి డాక్టర్ ఆర్.తులసీరామ్ నాయుడులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బాలాకుమార్ పిచాయ్ మాట్లాడుతూ విద్యార్థులు తమవిద్యా ప్రయాణం ప్రారంభ దశలోనే పరిశోధన,రచనా నైపుణ్యం మరియు విజ్ఞానాన్ని పంచుకునే అవకాశం కలిగే ప్రక్రియలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.వెబ్ ఆఫ్సైన్స్-ఎస్.సి.ఐ-టైర్-1 జర్నల్స్ అనేవి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన, కఠినమైన సమీక్ష ప్రక్రియను అనుసరించే అత్యున్నత నాణ్యత గల పరిశోధనా పత్రికలుగా పేర్కొన్నారు.ఈ జర్నల్స్లో ప్రచురితమైన పరిశోధనలకు ప్రపంచస్థాయిలో విశ్వసనీయతతోపాటు అకాడెమిక్ విలువ ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు.అలాగే ఇంపాక్ట్ ఫ్యాక్టర్ అనేది ఒక జర్నల్లో ప్రచురితమైన పరిశోధనలకు ఎంత స్థాయిలో ఇతర పరిశోధకులు సూచనలు ఇస్తున్నారో చూపించే ముఖ్యమైన ప్రమాణమని వివరించారు.ఎక్కువ ఇంపాక్ట్ ఫ్యాక్టర్ ఉన్న జర్నల్స్ నాణ్యత,విశ్వసనీయత,ప్రభావాన్ని సూచిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమారన్ షణ్ముగం మాట్లాడుతూ మేథో సంపత్తి హక్కులు ప్రాముఖ్యత,పేటెంట్లు,కాపీరైట్స్,ట్రేడ్మార్క్లు,డిజైన్ హక్కులు వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించడంతోపాటు,ఐ.పి.అర్ కు సంబంధించిన వివాదాలు,చట్టపరమైన సమస్యలు,పరిష్కార విధానాలను నిజ జీవిత ఉదాహరణలతో వివరించారు.ప్రపంచ మేథో సంపత్తి సంస్థ అందించే దూరవిద్యలో వైవిధ్య కోర్సుల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుపొందిన సర్టిఫికేషన్ అవకాశాలు, వాటి ఉపయోగాలు మరియు నమోదు విధానాలను వివరించారు.ఒక స్టార్టప్ కంపెనీలో ప్రైవేట్ పెట్టుబడి ఐడియాలను ఎలా సమర్థవంతంగా ప్రెజెంట్ చేయాలి,రీసెర్చ్ ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా ఎలా మలచాలి,స్టార్టప్ పిచింగ్లో పాటించాల్సిన ముఖ్యాంశాలపై విద్యార్థులకు వివరించారు. విభాగాధిపతి డాక్టర్ ఎన్.నవీన్ కుమార్, డాక్టర్ ఆర్.కల్పనా,కో-ఆర్డినేటర్స్ డాక్టర్ కె.రాధికా, డాక్టర్ కే.నిర్మలా దేవి,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ల పంపిణీకై ఎదురుచూస్తున్న శిక్షణ పొందిన మహిళలు



**పీలేరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని మహిళలందరికీ సామాజిక ఆర్థిక వైద్యం విద్యపై ఎదుగుదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టే అమలు చేస్తున్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది ఉంటే పిల్లలు అంతమందికి ఒక్కొక్కరికి సంవత్సరానికి 15000 రూపాయలు , దీపం పథకం కింద ఏడాదికి ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలందరికీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించారు. డాక్రా గ్రూపులలో తీసుకున్న రెండు లక్షల రుణం తీసుకున్న వారికి 75 వేల రూపాయలు రుణమాఫీ చేశారు. ఆరు నెలలకు మునుపు మహిళలు స్వయం ఉపాధి నిమిత్తం రాష్ట్రవ్యాప్తంగా లక్ష కుట్టు మిషన్లను బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తామని ప్రకటించారు. ప్రతి మండల కేంద్రాలలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి దినం మూడు విడతలుగా మహిళలకు 90 రోజులు పాటు శిక్షణ ఇచ్చారు. శిక్షణ శిబిరాలన్ని మండల ప్రజా పరిషత్ అధికారి ఆధ్వర్యంలో జరిగాయి. మూడు నెలలకు మునుపే కుట్టు మిషన్ శిక్షణ మోగిసాయి. ఒక్కొక్క మండలంలో 200 నుండి 300 మంది మహిళలు శిక్షణ పొందారు. వారు శిక్షణ తీసుకున్నట్లు ధ్రువీకరణ పత్రాలు ఇంతవరకు ఇవ్వలేదు. ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీ మహిళలతో పాటు అగ్రకులాల కు చెందిన వారు కూడా శిక్షణ పొందారు. వితంతువు మహిళలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని కూడా ప్రకటించారు. అన్నమయ్య జిల్లాలో సుమా 20వేల మహిళలు శిక్షణ పొందారు. కుట్టు మిషన్లలో మెరిట్, సింగర్ అనే రకాలు ఉన్నాయి. ఒక్కొక్క మిషన్ 5000 నుండి పదివేల రూపాయల వరకు బహిరంగ మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ మిషన్ల కొనుగోలు పంపిణీ కూడా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేస్తామని ప్రకటించారు. మహిళలను లక్షాధికారులు చేస్తామని ఐదు సంవత్సరాలలో వారి ఆర్థిక స్తోమత రెట్టింపు చేస్తామని కూడా ప్రకటించారు. అయితే శిక్షణ పొందిన అగ్రకులాలకు చెందిన మహిళలు తమ సొంత నిధులు డబ్బులతో మిషన్లను కొనుగోలు చేసుకున్నారు. త్వరలో చంద్రబాబు నాయుడు కుట్టు మిషన్లను పంపిణీ చేస్తారని అపార నమ్మకం ఉంది . కుట్టు మిషన్ల పంపిణీపై వారు కోటి ఆశలు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. ఈ విషయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించాల్సి ఉంది.

## సుగవాసి ప్రసాద్ బాబుని సన్మానించిన టిడిపి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా సుగవాసి ప్రసాద్ బాబుని ఇటీవల పార్టీ అధిష్టానం నియమించిన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో శుక్రవారం రాయచోటిలోని ఆయన స్వగ ృహం నందు మదనపల్లి పట్టణానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిశెట్టి అంజనేయులు,33వ వార్డు ఇంచార్జ్ రామిశెట్టి కృష? (కమలామ్రి), టీడీపీ సీనియర్ నాయకులు రామిశెట్టి రత్నమయ్య,శిబ్బాల వేణుగోపాల్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రసాద్ బాబు మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా పలకరించారని, రాజకీయాలలో సుగవాసి కుటుంబం





అత్యంత ప్రజాదరణ పొందిందన్నారు.స్వర్గీయ సుగవాసి పాలకొండ రాయుడు మంత్రి,ఎంపీగా ప్రజలకు విశేషమైన సేవలు అందించారని కొనియాడారు.ఆయన కుమారుడు సుగవాసి ప్రసాద్ బాబు తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవకు పునరంకితమవుతూ తెలుగుదేశం పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఆయన సమర్థతను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమించడం శుభసూచికమన్నారు.సుగవాసి ప్రసాద్ బాబు సారధ్యంలో రాజంపేట పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ మరింత శక్తివంతంగా తయారవుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

# భారత గడ్డపై సిపిఐ 100 సంవత్సరాల అజరామరమైన చరిత్ర

- దేశ సమగ్రత సమైక్యత కోసం అనునిత్యం సిపిఐ పోరాటం
- ప్రజల హక్కుల కాపాడడంలో ఎన్నో చట్టాలను రావడంలో సిపిఐ కీలక పాత్ర
- పేదవారికి ఇంటి స్థలాలు, వ్యవసాయ భూమి దక్కిందంటే అది సిపిఐ పోరాట ఫలితమే
- రాజంపేటలో సిపిఐ పతాకాన్ని ఎగరవేసిన జిల్లా కార్యదర్శి పి మహేష్




**రాజంపేట మేజర్ న్యూస్:** భారతదేశ గడ్డపైన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పోరాట ప్రస్థానం 100 సంవత్సరాలు గడిచాయని 1925 సంవత్సరంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో భయం పుట్టించిన ఒక శక్తివంతమైన పోరాటం ఆవిరవేంచిందని ఆ పోరాట పార్టీనే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని అక్టోబర్ విప్లవం నుండి సూార్తే పొందిన యువ విప్లవకారులు, కార్మికులు, రైతులు ఒకటై వలసవాద పాలనకు వ్యతిరేకంగాను, సామాజిక సమానత్వ సాధన కొరకు ఒక పోరాటపంథాను ఎంచుకున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామక ృష? దేవర , పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ ల ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ వంద సంవత్సరాల జెండాను జిల్లా కార్యదర్శి పి మహేష్ ఎగరవేశారు. ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ మాట్లాడుతూ 1925 సంవత్సరంలో కాన్పూర్ లో ఆవిరవేంచిన భారత కమ్యూనిస్టు పార్టీ "సిపిఐ" కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని అది అణగారిన ప్రజల యొక్క ఆకాంక్షల గొంతుకై అన్యాయానికి, అసమానతలకు వ్యతిరేకంగా పిడికిలెత్తి పోరాటాల నిర్వహించిందని అలాంటి కమ్యూనిస్టు పార్టీ భావజాలం వ్యాప్తి చెందితే తమ మూలాలు కదిలిపోతాయని భయంతో బ్రిటిషు ప్రభుత్వం కమ్యూనిస్టు ఉద్యమాన్ని మొగ్గలోనే తుంచివేయాలని అనేకమైన కుట్ర కేసులు నమోదు చేసిందని అందులో కాన్పూరు కుట్ర కేసు, మీరట్, పెషావర్ కుట్ర కేసులు. అ కుట్రకేసుల్లో ఎంతోమంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు జైళ్ల పాలైనారని. బ్రిటీషు వారు ఎన్ని నిర్బంధాలు పెట్టినప్పటికీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బలహీన పడకపోగా అంతకంతకు బలపడిందని వారు అన్నారు. బ్రిటిష్ పాలనలో పేదలు, కార్మికులు, రైతులు ఎదుర్కొన్న అన్యాయాలకు స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక ఉద్యమాలు, రైతు సంఘాలు, ప్రజా ఉద్యమాల ద్వారా పార్టీ ప్రజల్లో చైతన్యం నింపిందని. స్వాతంత్ర్యానంతరం కూడా భూసంస్కరణలు, కార్మిక హక్కులు, ప్రజాస్వామ్య విలువల కోసం %జ్రూ×% నిరంతరం పోరాడిందని. జైళ్లను, నిషేధాలను ఎదుర్కొన్నా పార్టీ వెనుకడుగు వేయలేదని వందేళ్లు పూర్తి చేసిన %జ్రూ×%, సమానత్వం, న్యాయం, సెక్యులరిజం లక్ష్యాలతో ముందుకు సాగుతోందని. ఎర్రజెండా కింద సాగిన ఈ శతాబ్దపు పోరాటం భవిష్యత్తుకూ మార్గదర్శకంగా నిలిచిందని వారు కొనియాడారు. స్వాతంత్రం అనంతరం అనేక చట్టాలు అది భూ హక్కు చట్టం కావచ్చు సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ చట్టం ఆహార భద్రత చట్టం విద్యాహక్కు చట్టం కార్మిక చట్టాలు తీసుకురావడంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) కీలకపాత్ర పోషించిందని వారు గుర్తు చేశారు ప్రస్తుతం దేశంలో రాష్ట్రంలో పరిపాలిస్తున్నటువంటి కబలి ఇంజన్ సర్కార్ దేశంలోనే ప్రజలను రోజురో జుకు వారి హక్కులను హరిస్తూ హింసిస్తున్నదని ప్రజల జీవన పరిస్థితులు పైన మతవిద్వేషాలతో రెచ్చగొడుతూ దేశంలో రావణకాష్టగా మారుస్తున్నారని వారు అన్నారు మరోపక్క రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ కాస్త రోజురోజుకు ట్రబుల్ ఇంజన్ సర్కార్గా మారిపోతున్నదని ప్రజల కడుతున్నటువంటి పనుల ద్వారా నిర్మితమైన ప్రజా సంపదలను ప్రైవేటు కార్పొరేట్ వ్యక్తులకు అటు దేశంలో ఇటు రాష్ట్రంలో దారా దత్తం చేస్తున్నారని దేశ సంపద అయినటువంటి వాటిని కాపాడుకోవాలని ఈ దేశ రక్షణ సమగ్రత సమైక్యతను కాపాడడం కోసం మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని వారన్నారు. ఈ వంద సంవత్సరాల భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) పోరాటాలు నిర్వహించి అసువులు బాసిన ఈ రాజంపేట కోడూరు ప్రాంతంలో ఎంసీ ఆంజనేయులు పంజాబ్ నరసింహారెడ్డి, మలిశెట్టి చిన్నయ్య, కమ్ము సాహెబ్ అండ్ బ్రదర్స్ శ్యామలాదేవి , తుంగ శ్రీహరి, మురళి, సి కె మూర్తి,ఎస్ వి సుబ్బరాయుడు , చోడవరం శంకరయ్య,ఎమ్మెస్ నాయుడు టి.రెడ్డయ్య, తుంగ మునయ్య లాంటి మహనీయులు వారి పోరాటాల సూార్తే ఈ ప్రాంత అభివ ృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించారని వారిని మనణ చేసుకున్నారు. జనవరి 18వ తేదీన సిపిఐ శతమార్చికోత్సవాల జాతీయ ముగింపు సభ తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంలో జరుగుతున్నదని ఆ సభకు దేశ నలుమూలల నుండి లక్షలాదిమంది కమ్యూనిస్టు కార్యకర్తలు పాల్గొనబోతున్నారని వివిధ దేశాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొనబోతున్నారని ఆ ముగింపు సభకు ఈ జిల్లా నలుమూల నుండి వందలాదిమంది తల్లి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర సిపిఐ నాయకులు నాగేశ్వరరావు పరమయ గారి సుబ్రహ్మణ్యం సాయి వెంకటేష్ పెంచలయ్య శంకర షావలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.